## కందిపంటలో పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



కందిపంటలో దిగుబడిని అంచనా వేస్తున్న అధికారులు

మండలంలోని గంటాపురం గ్రామంలో కందిపంటలో వ్యవసాయ, గణాంకశాఖ అధికారులు పంటకోత ప్రయోగాలను నిర్వహించారు. గురువారం గ్రామంలోని 106, 1బి సర్వే నెంబరులో రైతు శివమ్మ పొలంలో సాగు చేసిన కందిపంటలో జిల్లా అర్థగణాంకశాఖ అధికారి విజయ్ కుమార్ పర్యవేక్షణలో ఏఎస్ఓ లక్ష్మీనరసింహ శర్మ, విహెచ్ఏ హసీనాబీ పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఏడు రోజుల క్రితం కోసిన కందిపంటను ఎండబెట్టిన తరువాత దిగుబడి 0.530గ్రాములు వచ్చినట్లు ఏఎస్ఓ తెలిపారు. ఈ పంటకోత దిగుబడిని ఓరియంటల్ ఇన్సూరెన్స్ జిల్లా కోఆర్డినేటర్ చంద్రమోహన్, ఏఈఓ ఉపేంద్రరెడ్డి విఆర్ఏ నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్సైగా ఎంపికైన ఎం.చెర్లోపల్లి యువకుడు

బత్తలపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



కుటుంబ సభ్యులతో అఖిల్‌కుమార్

మండలంలోని ఎం.చెర్లోపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట అఖిల్‌కుమార్ అనే యువకుడు బుధవారం రాత్రి విడుదలైన ఎస్ఐ పరీక్షా ఫలితాలలో ఎస్సైగా ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మండలంలోని మాల్యవంతం పంచాయితీలోని ఎం.చెర్లోపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట లక్ష్మీనారాయణ, లక్ష్మీదేవి దంపతుల రెండవ కుమారుడు అఖిల్ కుమార్ అనంతపురంలోని ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తీచేసి టెక్ మహేంద్ర కంపెనీలో ఏడాది పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విధులు నిర్వహించారు. 2020లో కానిస్టేబుల్‌గా ఎంపికై అగళి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ, జిల్లా కార్యాయలంలో సైబర్ సెల్ డిపార్ట్‌మెంటులో డెపుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. కానిస్టేబుల్‌గా వున్న అఖిల్‌కుమార్ ఏపి స్టేట్‌లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంటు నిర్వహించిన ఎస్ఐ పరీక్షకు హజరై బుధవారం రాత్రి విడుదలైన ఫలితాల్లో రాయలసీమ జోనల్‌లో ఏడవ ర్యాంకు సాధించారు. ఎస్ఐగా ఎంపిక కావడంపట్ల కుటుంభ సభ్యులతో పాటు గ్రామస్థులు, తోటి ఉద్యోగులు అఖిల్‌కుమార్‌కు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## సొసైటీల భూములు అనర్హుల పాలు

### - ఆర్‌డిఓకు ఫిర్యాదు

ధర్మవరం టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త



ఆర్‌డిఓకు ఫిర్యాదు పత్రం అందజేస్తున్న గోనుగుంట్ల వర్గీయులు

మండల పరిధిలోని రేగాటిపల్లి, చిగిచెర్ల సొసైటీల భూములు అన్యాక్రాంతమై అనర్హుల పాలయ్యాయని గోనుగుంట్ల సూర్యనారాయణ వరీయులు స్థానిక ఆర్‌డిఓ, తహశీల్దార్ కార్యాలయాలలో ఆధారాలతో ఫిర్యాదు చేశారు. గతం నుండి సాగులో ఉన్న రైతులను కాదని వారి పట్టాలను రద్దుచేసి భూములు ఉన్న బడా రైతులతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ధారాదత్తం చేశారని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులచుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని చిగిచెర్ల సొసైటీ భూములను అక్రమంగా వారం రోజుల క్రితం బినామీ పేర్లతో అధికారపార్టీకి చెందిన వారికి పట్టాలు ఇచ్చారని గ్రామస్తుడు అరవిందరెడ్డి వాపోయారు. సొసైటీ పరిధిలోని 398 ఎకరాలను బ్రిటీష్ పాలననుండి 79 మంది ఎస్‌సి రైతులు సాగుచేసుకుంటున్నారని తెలిపారు. భూముల్లో బోర్లు, బావులు తవ్వుకుని పండ్లతోటలసాగు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. సాగురైతులను బెదరించి సంతకాలు పెట్టించుకుని పట్టాలను రద్దుచేసి అనర్హులకు పట్టాలు ఇచ్చారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూముల అంశంపై హైకోర్టులో వ్యాజ్యం ఉన్నప్పటికీ అధికారులు అధికారపార్టీ వారి వత్తిళ్ళకు గురై అక్రమాలకు పాల్పడ్డారని ఆయన వాపోయారు. అధికారపార్టీ వారు బినామీ పేర్లతో భూములను కాజేశారని ఆయన తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఒకే కుటుంబంలోని 3,4 సభ్యుల పేర్లతో పట్టాలు ఇవ్వడం విడ్డూరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణస్వామి యాదవ్ మాట్లాడుతూ మండలంలో భూముల పంపిణీలో రెడ్డి సామాజిక వర్గానికే అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఇటీవల పట్టాలు ఇచ్చిన లబ్దిదారుల జాబితాలో 42 మంది ఉండగా అందులో 22 మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే ఉండడం బాధాకరమన్నారు. ప్రతి సభలోనూ నా బిసి, నా ఎస్‌సి, నా ఎస్‌టి. నా మైనార్టీ అంటూ చంకలు గుద్దుకుంటున్న ముఖ్యమంత్రి మాటలు ఇక్కడ అమలు కాలేదని ఆయన తెలిపారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టిల నుండి భూములు దౌర్జన్యంగా లాక్కొని రెడ్లకు ఇస్తున్నారని ఆయన తెలిపారు. ఇది ఎన్నికల కోసం చేసిన స్టంట్‌గా గమనించాలని ఆయన ప్రజలకు సూచించారు. వచ్చేది తమ ప్రభుత్వమని, అక్రమాలకు పాల్పడిన అధికారుల భరతం పడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో డిష్ రాజు, తుంపర్తి పరమేష్, చిలకం సూర్యనారాయణరెడ్డి, శేఖర్, దుస్సా క్రిష్ణ, రాప్తాటి రాము, లాయర్ దస్తగిరి, గిరిధర్, సయ్యద్ బాష, హరిక్రిష్ణ, నబీరసూల్‌తో పాటు పలువురు బాదితులు పాల్గొన్నారు.

## మరో 20 ఏళ్లు ఏపికి జగనే ముఖ్యమంత్రి..

### - జన్మదిన వేడుకల్లో రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర

సోమందేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

మరో రెండు దశాబ్దాల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని, రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర పేర్కొన్నారు. గురువారం వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమందేపల్లిలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సర్కిల్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. పెద్ద ఎత్తున హాజరైన వైకాపా శ్రేణులకు అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు రామచంద్ర మాట్లాడుతూ.. త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో వైకాపా పార్టీ ఘన విజయం సాధిస్తుందని, మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారని పేర్కొన్నారు. ఐదేళ్లలో ప్రజాసంక్షేమంకోసం అమలుచేసిన పథకాలు,వైకాపాను గెలిపిస్తాయన్నారు. ఈఎన్నికలే టిడిపి,జనసేనలకు చివరిఎన్నికలుగా మిగిలిపోతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచు గంగాదేవి నరసింహమూర్తి, నాయకులు రామకాంత్‌రెడ్డి, జడ్పిటిసి అక్కులప్ప, పరిగి బాలాజీ, సుధాకర్‌రెడ్డి, క్రా సంజీవరెడ్డి, దీలీప్‌రెడ్డి, వైఎస్ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, ఎస్‌ఎం బాషాలతోపాటు పెద్ద ఎత్తున వైకాపా అభిమానులు పాల్గొన్నారు.

## వరిగడ్డి వేలంపాట...

**కణేకల్లు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: :** మండల కేంద్రంలో గల ఎస్‌ఎస్‌ఎం మరియు పిడిఓ ఫారములకు చెందిన 135ఎకరాల 2023 ఖరీఫ్‌కు సంబందించిన వరి గడ్డిని బహిరంగ వేలం పాట ఈ నెల 27వ తేదీన నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ సంచాలకులు నారాయణనాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. 27వ తేదీ మధ్యాహ్నం 12గంటల లోపు అసిస్టెంట్ డైరెక్టర్ ఫార్మ్ ఎస్‌ఎస్ ఎంఎస్ సేల్స్ ప్రొసిడ్స్ వారి పేరు మీద ధారావత్ సొమ్ము లక్ష రూపాయలు బ్యాంకు డిడి రూపంలో వ్యవసాయ కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. కావున మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాని ఆయన కోరారు.

## ఆర్‌కెపిఎల్ టోర్నీ విజేత పెనుకొండ

సోమందేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర

40 రోజులపాటు సోమందేపల్లి మండల కేంద్రంలో వైసీపీ నాయకులు రమాకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్‌కెపిఎల్ టోర్నీ విజేతగా పెనుకొండ థండర్స్ ఎలెవెన్స్ టీం గెలుపొందింది. సుమారు 40 రోజులపాటు 84 టీంలు క్రికెట్ పోటీల్లో పాల్గొన్నాయి. తన తండ్రి పెనుకొండ మాజీ ఎమ్మెల్యే ఎస్. నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఆయన తనయుడు ఎస్.రమాకాంత్‌రెడ్డి క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. ఆర్గనైజర్లుగా సుధీర్‌రెడ్డి, బాబా, పృథ్వీలు నిర్వహించారు. విన్నర్స్‌కు రూ.లక్ష, రన్నర్స్‌కు రూ.50వేలు ప్రైజ్ మనీతోపాటు కప్పులు అందించడం జరిగింది. టోర్నీ ఫైనల్‌మ్యాచ్ పెనుకొండ థండర్స్, సోమందేపల్లి థల ఎలెవెన్స్ మధ్య ఉత్కంఠ భరితంగా సాగింది. 20 ఓవర్ల పాటు కొనసాగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన థల ఎలెవెన్స్ 64 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన పెనుకొండ థండర్స్ 12 ఓవర్లలోనే విజయాన్ని సాధించింది. ఈ విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర హాజరయ్యారు. ఆయనతోపాటు పెనుకొండకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచు గంగాదేవి నరసింహమూర్తి, నాయకులు రమాకాంత్‌రెడ్డి, జడ్పిటిసి అక్కులప్ప, పరిగి బాలాజీ,సుధాకర్‌రెడ్డి, క్రాసంజీవరెడ్డి, దిలీప్‌రెడ్డి, వైస్‌ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, ఎస్‌ఎంబాషాలతోపాటు పెద్దఎత్తున క్రీడాభిమానులు పాల్గొన్నారు.



విన్నర్స్‌కు ట్రోఫీతోపాటు నగదును అందిస్తున్న దృశ్యం

## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

అగళి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



వేడుకలను జరుపుతున్న దృశ్యం

ముఖ్యమంత్రి జగన్‌మోహాన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా బస్టాండ్‌ప్రాంతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం, జగన్ చిత్రపటానికి పాలాభిషేకంతోపాటు టపాసులను పేల్చి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలకు ఎంపిపి రేణుకా కామరాజు, కన్వీనర్ శ్రీనివాస్, జెసిఎస్ కన్వీనర్లు శివకుమార్, మహేంద్ర చేతులు మీదుగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు వైఎస్‌ఆర్‌సిపి ఎంఎల్‌ఏ ఆశావహులు శివలింగప్ప, జయరామప్ప, సర్పంచులు నటరాజు, కృష్ణ, రంగన్న, వెంకటస్వామి, మారప్ప, రామకృష్ణప్ప, మారన్న, బసవరాజు, ఎంపిటిసిలు బసవరాజు, సతీష్, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, విమల ఆరాధ్య, సర్పంచు శివకుమార్, ఎంపిటిసి సురేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ లింగరాజు, నాగరాజు, మంజునాథ్, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

అమరాపురం,డిసెంబర్ 21,ప్రభాతవార్త:



విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ దృశ్యం

మండలంలోని అమరాపురం కస్తూరిబా గాంధీ బాలిక పాఠశాల మరియు వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ట్యాబ్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,ఎంపిపి ఈరన్న,వైస్ ఎంపిపి కృష్ణమూర్తి,కార్పొరేషన్ డైరెక్టర్ వీర జాతరాయప్ప,సర్పంచ్ హితేంద్ర, ఎంపిటిసిలు నారాయణగౌడ్,జయరాం,మైదారప్ప తదితరులు పాల్గొన్నారు. సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు కస్తూరిబా పాఠశాల ఎస్ఓ,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్పిటిసి ఎంపిపి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ట్యాబ్ ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.విద్య పట్ల జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తూ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చినట్లు వారు పేర్కొన్నారు.

## ఘనంగా ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

అమరాపురం,డిసెంబర్ 21,ప్రభాతవార్త:



జన్మదిన వేడుకల దృశ్యం

మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి 50 జన్మదిన వేడుకలను అమరాపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిలోక్‌నాథ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా రెండవసారి కోనసాగే అవకాశాన్ని ఆ దేవుడు జగన్మోహన్ రెడ్డికి ప్రసాదించాలని అమరాపురం మండలంలోని వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులు కలసి పేర్కొన్నారు.జగన్మోహన్ జన్మదిన వేడుకలను బసవనపల్లి, హాలుకూరు. వలస,హేమావతిలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అమరాపురం మండల కన్వీనర్ త్రిలోకనాథ్,మండల ఎంపిపి ఈరన్న,జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,కార్పోరేషన్ డైరెక్టర్ వీరకేత రాయప్ప,జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి,మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ రోజుకు చేరిన అంగన్‌వాడీల నిరసన

అగళి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



తహశీల్దారు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

తమ సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు చేస్తున్న ధర్నా నిరసనలు 10వ రోజుకు చేరుకున్నాపట్టించుకునే వారే కరువయ్యారు. తహశీల్దారు కార్యాలయం ముందు అంగన్‌వాడీ కార్యకర్తలు ఒకరికొకరు చేతులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలని, 26వేలకు జీతం పెంచాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. జగన్‌మొండి వైఖరిని వీడనాడాలని, వివిధ రకాలుగా 10 రోజుల ను ంచి నిరసన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని తమ డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు నిరసనలు కొనసాగుతాయని అంగన్‌వాడీలు హెచ్చరించారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

### - యుటిఎఫ్ నాయకులు

పెనుకొండ, డిసెంబర్ 21 ప్రభాతవార్త



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని యుటిఎఫ్ నాయకులు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణను కోరారు. గురువారం యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతి నెలా ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల అరియర్స్ బకాయిలు విడుదల చేయాలని ఎపిజిఎల్ఐ పిఎఫ్ లోన్లు పెట్టుకున్న వారికి నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో జిల్లాఅధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయచంద్రారెడ్డి, యం.సుధాకర్, జిల్లా కార్యదర్శి నరేష్, సీనియర్‌నాయకులు నారాయణస్వామి, నబి, రమేష్, ఉపేంద్ర, గంగాధర్, మారుతి, శేషాద్రి, అశ్వర్థ, లక్ష్మానాయక్, నాగేంద్ర, సుబ్బరాయుడు, రమేష్, రామాంజినేయులు, సత్యమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాల్‌బ్యాడ్మింటన్ దినోత్సవం

గుత్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



క్రీడాకారులు కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పట్టణంలో గురువారం బాల్‌బ్యాడ్మింటన్ జాతీయ దినోత్సవాన్ని క్రీడాకారులు ఘనంగా నిర్వహించారు. అరుజున్ అవార్డు గ్రహీత పిచ్చయ్య జయంతిని పురస్కరించుకుని బాల్‌బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆయన జ్ఞాపకార్థం ఈ క్రీడా దినోత్సవాన్ని ప్రారంభించారు. కేక్ కట్ చేసి క్రీడాకారులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కోనంకి కృష్ణ, కార్యదర్శి నాగరాజు, రిటైర్డ్ పిఇటి రాజేంద్రప్రసాద్, వేణుగోపాల్, రమేష్, దాదా, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల ఆందోళన

గుత్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



అంగన్‌వాడీలు ఆందోళన చేస్తున్న దృశ్యం

న్యాయసమ్మతమైన తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడివర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన గురువారం నాటికి 10వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు శిబిరంలో ప్లేట్లతో శబ్దం చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దిగివచ్చేవరకు ఆందోళన విరమించే ప్రసక్తేలేదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. పలు కార్య క్రమాలకు వచ్చిన ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిని కలిసి తమ గోడును చెప్పుకున్నారు. సాధ్యమైనంత వరకు మీకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శోభారాణి, గంగా, పార్వతి, నాగరత్న, లలిత, సిఐటియు నాయకులు మల్లేష్, నిర్మల, సిపిఎం కార్యదర్శి రామకృష్ణ,పాల్గొన్నారు.

## ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మడకశిర డిసెంబర్ 21 ప్రభాతవార్త;



కేక్ కట్ చేస్తున్న వైసి.గోవర్ధన్‌రెడ్డి

వైకాపా రాష్ట్ర కార్యదర్శి వైసి. గోవర్ధన్‌రెడ్డి ఆధ్యర్యంలో వారి స్వగృహంనందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి కేక్‌ను అందరికి పంచిపెట్టారు. అనంతరం వైసి.గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కీ॥శే॥వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మరణం తరువాత మరణాన్ని తట్టుకొని వైఎస్ఆర్ పార్టీని స్థాపించి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన గొప్ప నాయకుడు మన జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో వైజి.నందన, న్యాయవాది గోపినాథ్, మాజీ కన్వీనర్ చౌడరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, మాజీ ఎంపిటీసి వెంకటరం గారెడ్డి, బ్రెడ్ల నాగరాజు, సురంగాల నాగరాజు,రఘు,తిమ్మప్ప,మధు, బాలరాజు, చంద్ర, కాంతరాజు, నరసింహారెడ్డి,శ్రీనివాసరెడ్డి, క్రిష్ణారెడ్డి,బాబు, చంద్రశేఖర్‌రెడ్డి, రమేష్‌నాయుడు, నాగేష్,నరేష్,ధనుంజయ,రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె విరమించని అంగన్‌వాడీ కార్యకర్తలు

గుడిబండ, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మానవహారంగా నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు తమ డిమాండ్లను పరిష్కరిం చాలంటూ నిరవధిక సమ్మెను చేపట్టా రు. ఈ సందర్భంగా తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు సహాయకులు మానవ హారంగా ఏర్పడి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మహాదేవమ్మ, లక్ష్మీదేవి, నాగమణి, బీమాభాయి, సుజాత, దేవీరమ్మ, నాగవేణి తదితర అంగన్‌వాడీ కార్యకర్తలు సహాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జన్మదినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ సారధి, నవరత్నాల నిర్మాత, జననేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహం దగ్గర సందర్భంగా రాప్తాడు వైఎస ఆర్‌సిపి సీనియర్ నాయకులు, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల వైసీపీ మండల, నాయకులు, కార్యకర్తలతో కలసి, భారీ కేకు కట్ చేసి, జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, వైసిపి కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రప్రజలు ఆశాజ్యోతి జనహృదయ నేత, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలియజేస్తూ, ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చెన్నేకొత్తపల్లి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నర్సిరెడ్డి, జడ్పిటిసి మైలారప్ప, గోవిందరెడ్డి, ఎంపిపి, మజ్జిగ అంజలి, సింగల్ విండో అధ్యక్షులు డోలా రామచంద్రరెడ్డి, మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు, ప్యాదిండి నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, ఎస్టిడి శ్రీనివాస్‌రెడ్డి, బొగ్గు కిష్టా, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

కుందుర్పి, డిసెంబర్ 21 ప్రభాతవార్త





కేక్‌ను కట్ చేస్తున్న వైకాపా నాయకులు , 8వ తరగతి విద్యార్థులుక ట్యాబులను అందజేస్తున్న దృశ్యం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచు మారుతేశ్వరి రామమూర్తి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ :** పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు ఎంఈఓ తిప్పేస్వామి ఆధ్వర్యంలో ట్యాబులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, ఎంపిపి కమలమ్మ నాగరాజు, వైఎస్ ఎంపిపి భీమిరెడ్డి, ఎంపిటిసి గంగమ్మ హనుమంతరాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్, రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, స్కూల్ కమిటీ చైర్మన్ లక్ష్మణ మూర్తి కమిటీ సభ్యులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో వైసిపి నాయకుడు మృతి

కంబదూరు,డిసెంబర్ 21,ప్రభాతవార్త:



హనుమంతరాయుడు (ఫైల్ ఫోటో)

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన వైసిపి నాయకుడు బడిగి హనుమంతరాయుడు(65) గురువారం తెల్లవారు జామున బెంగళూరులో గుండెపోటుతో మృతి చెందారు.ఉపాధి కోసం బెంగళూరుకు వలస వెళ్లిన తమ కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి స్వగ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈయన మృతిపట్ల పలువురు వైసిపి నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మృతునికి ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నడు.

## ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

కంబదూరు,డిసెంబర్ 21,ప్రభాతవార్త:



కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

మండల కేంద్రంలోని స్థానిక వైయస్సార్ సర్కిల్ నందు గురువారం సీఎం జగన్ జన్మదిన వేడుకల ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైసిపి నాయకులు కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.అంతకమునుపు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ ఏపి సీఎం జగన్మోహన్‌రెడ్డి తండ్రి రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ బాబు రెడ్డి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలి శంకరప్ప,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోవిందు,సచివాలయ మండల కన్వీనర్ గంగాధర,పార్టీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్,ఎంపిటిసి మల్లేష్,ఆలయ ధర్మకర్త వెంకటేశులు,జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి హనుమంతరాయుడు,వాణిజ్య సహాయ కార్యదర్శి వడ్డే వెంకటప్ప,మైనార్టీ సహాయ కార్యదర్శి అబ్బాస్,రాము,ఈడిగ పవన్,హనుమంతరాయుడు,వడ్డే అంజి,చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## 1998 డిఎస్సీ టీచర్ల ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు

కంబదూరు,డిసెంబర్ 21,ప్రభాతవార్త:



జన్మదిన వేడుకలుజరుపుకుంటున్న దృశ్యం

ఏపి సీఎం జగన్మోహాన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకోని కంబదూరు మండల కేంద్రంలో 1998 డీఎస్సీ టీచర్లు గురువారం స్థానిక నాయకులతో కలసి కేక్ కట్ చేసి జీఎం జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1998 ఎంటిఎస్ టీచరలకు మరింత ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు.

## ఎస్ఐకు ఎంపికైన రైతుబిడ్డ

కంబదూరు,డిసెంబర్ 21,ప్రభాతవార్త:



ఎస్ఐకు ఎంపికైన అరుణాచలం

మండలం కుర్లపల్లి గ్రామానికి చెందిన దుర్గప్ప,నాగరత్నమ్మల కుమారుడు అరుణాచలం ఆంధ్రప్రదేశ్ ఎస్ఐ ఫలితాల్లో సత్తా చాటారు.ఏపిలో విడుదల చేసిన ఎస్ఐ పరిక్ష ఫలితాల్లో ఎస్ఐగా ఎంపికయ్యారు.ఎస్ఐగా ఎంపికైన అరుణాచలంకు పలువురు అభినందనలు తెలిపారు.ప్రస్తుతం తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## గ్రానైట్ తవ్వకాలు ఆపాలని తహశీల్దార్‌కు వినతి

కంబదూరు,డిసెంబర్ 21,ప్రభాతవార్త:



వినతి అందిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని కదిరిదేవరపల్లి గ్రామ శివారు ప్రాంతాల్లో క్వారీ యజమాన్యాలు చేపడుతున్న గ్రానైట్ త్రవ్వకాలను వెంటనే అపివేయాలని జిల్లా రైతు ప్రధాన కార్యదిర్శ హనుమంత రాయుడు గురువారం మండల తహశీల్దార్ నయాజ్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వారీ యజమాన్యలు నిర్వహించే గ్రానైట్ పనుల వలన చుట్టుపక్కల ఉన్న రైతులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆయన మీడియాకు తెలియజేశారు.క్వారీ యజమాన్యాలు చేపడుతున్న పేలుళ్ల వల్ల రైతుల భోరుబావులు మూతపడే అవకాశం ఉందన్నారు.అనాదికాలం నుండి నెమలిగుట్టగా పిలువబడే ప్రాంతంలో గ్రానైట్ పనులు చేపడుతుండడం చట్ట విరుద్ధమన్నారు.అంతే కాకుండా అక్కడ ఉన్న కొండను ధ్వసం చేయడం వలన వన్యప్రాణుల మనుగడకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చిన స్థంలో కాకుండా వారు మరోక చోట త్రవ్వకాలు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు.రెవెన్యూ శాఖ అధికారులు క్వారీ యజమాన్యనికి సంబంధించిన రికార్డులను పరిశీలించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

05ATP21_05ATP21.qxd 21-12-2023 PM 11:50 Page 1



## కోలాహలంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 21, ప్రభాతవార్త : వైఎస్సార్‌సిపి అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు, వైఎస్సార్‌సిపి శ్రేణులు కోలాహలంగా జరుపుకున్నారు. గురువారం స్థానిక వైఎస్సార్ కూడలిలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో భారీ కేక్ కోసి పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపిస్తూ అందరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న వైఎస్ జగన్ ఇలాంటి పుట్టిరోజులు ఎన్నో జరుపుకో వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సోదరుడు శ్రీనివాసరెడ్డి, ఎంపిపి పర్వీన్ భాను, జడ్పిటిసి దామోదర్‌రెడ్డి, మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి, అగ్రి అడ్వజరీ బోర్డు చైర్మెన్ లక్ష్మిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, సర్పంచ్ గోవిందు, ఎంపీటిసి గంగులప్ప, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కేశవ, నాయకులు మలక ఆశ్వర్థరెడ్డి, భారతి సిమెంట్ రఫీ, చింత రామచంద్రారెడ్డి, బాబ్జాన్, ప్రభాకరనాయుడు, చిన్నప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైసిపి నాయకులు

## 480 బాటిళ్ల కర్నాటక మద్యం స్వాధీనం

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 21, ప్రభాతవార్త : మండల పరిధిలోని బాబా సాహెబ్‌పల్లి వద్ద గురువారం ద్విచక్ర వాహనంలో కర్నాటక మద్యం తీసుకువెళుతున్న ఇరువురిని అరెస్ట్‌చేసి వారి నుండి 480 బాటిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపారు. అమడగూరు మండలం మహమ్మదాబాద్‌కు చెందిన హనుమంతు, నాగరాజులు ద్విచక్ర వాహనంలో 5 బాక్సుల్లో కర్నాటక మద్యం తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు బాబాసాహెబ్‌పల్లి వద్ద కాపుకాచి వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి 480 మద్యం, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కదిరి కోర్టులో హాజరుపరచినట్లు ఎస్సై వెల్లడించారు. మండల వ్యాప్తంగా ఎవరైనా కర్నాటక మద్యం అమ్మినా, నాటుసారా తయారు చేసి విక్రయించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరికలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఏఎస్సై కిశోర్‌రెడ్డి, కానిస్టేబుల్ లోకేష్, హెచ్‌జీ అంజి పాల్గొన్నారు.



వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైసిపి నాయకులు

## గడ్డి తింటూ వినూత్న నిరసన చేపట్టిన అంగన్‌వాడీలు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 21, ప్రభాతవార్త : అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలంటూ చేపట్టిన సమ్మె గురువారం పదోరోజు కొనసాగిం ది. స్థానిక సీడీపిఓ కార్యాలయం వద్ద సిఐటియు, అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్‌ల ఆధ్వర్యంలో అంగన్ వాడీలు వినూత్నంగా గడ్డి తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత పదిరోజులుగా సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం అన్నారు. కనీస వేతనం రూ 26 వేలు, పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు, సుప్రీం కోర్డు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయమని అడుగుతున్నా పట్టించుకోక పోవడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కుళ్లాయప్ప, శ్రీరాములు, అంగన్‌వాడీలు రంగమ్మ, ఆశీర్వాదమ్మ, మణిమాల, కిష్టమ్మ, వరలక్ష్మితో పాటు నల్లమాడ, ఓడిసి, అమడగూరు మండలాల అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గడ్డి తింటూ నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

## హంస వాహనంపై శ్రీమణికంఠుడు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 21, ప్రభాతవార్త : మండల పరిధిలోని యం కొత్తపల్లి బండపై కొలువుదీరిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు గురువారం శ్రీమణిక ంఠుడు హంస వాహన ంపై విహరించాడు. ఈ సందర్భ ంగా అయ్యప్పస్వామికి ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించిన అనంతరం అయ్యప్ప మాలదారులు, భక్తులు మణికంఠస్వామిని హంస వాహనంపై ఆశీనులు గావించారు. అనంతరం వడ్డివారిపల్లి, యం కొత్తపల్లి, ఓడీచెరువులోని వీదులలో ఊరేగించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఊరేగింపులో భాగంగా మండల కేంద్రానికి చెందిన ఏవిఎస్ ట్రేడర్స్ యజమాని సుదర్శన్‌రెడ్డి భక్తులకు తీర్థప్రసాదాలను అందచేశారు. అదే విధంగా అన్నదాన కార్యక్రమంలో భాగంగా 36వ రోజు సున్నంపల్లి పంచాయితీ నందివారిపల్లికి చెందిన అయ్యప్ప మాలల ధరించిన 18 మంది కుటంబ సభ్యుల ఆధ్వర్యంలో 373మంది అయ్యప్ప మాలదారులకు అన్న దాన వితరణ చేపట్టారు. వడ్డివారిపల్లికి చెందిన భాస్కరస్వామి రాత్రి అల్పాహారాన్ని ఏర్పాటు తన ఉదారతను చాటుకున్నట్లు పచ్చార్ల తెలియచేశారు.



హంస వాహనంపై కొలువు దీరిన అయ్యప్పస్వామి

## ఘనంగ సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

గాండ్లపెంట, డిసెంబర్ 21, ప్రభాతవార్త: గాండ్లపెంట మండల కేంద్రంలో ఘనంగా సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైయస్సార్ కూడలిలో కేక్ కట్ చేసి, అనంతపురం గాండ్లపెంట ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన గాండ్లపెంట మండల వైసిపి నాయకులు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

## జగనన్న పుట్టిరోజు సందర్భంగా సంబరాలు

తనకల్లు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ నందు స్థానిక వైసిపినాయ కులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు పోలం సిద్దారెడ్డి, బాబా ఫక్రొద్దీ న్, రహంతుల్లా, అయూబ్, మల్లికా ర్జున, కొండ సుధాకర్, శ్రీరాములు, రెడ్డిపీర, గౌస్‌పీర్, బాబ్‌జాన్, పులిశీనల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ డ్యాన్స్‌లు వేసుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. ఈ సంబరాలలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంబరాలు జరుపుకుంటున్న వైసిపి నాయకులు

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

అమడగూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సోదరుడు దుద్దుకుంట శ్రీనివాస్‌రెడ్డి (వాసు) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, కన్వీనర్ సూరిరెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ శేషురెడ్డి, సర్పంచులు షబ్బీర్, సరస్వతి, శంకర్, సురేందర్‌రెడ్డి, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, నాగరాజు, శ్రీరాములు, నారాయణ, సీనియర్ నాయకులు ఎస్‌పాల్ బాబురెడ్డి, డీలర్లు సుధాకర్‌రాజు, ఆదినారాయణ, శ్రీకాంత్, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జగనన్న పుట్టినరోజు వేడుకలు

తనకల్లు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొక్కంటిక్రాస్ నందు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి బాణా సంచాపేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థాని క వైసిపి నాయకులు, కార్యకర్తలు అందరూ వైసిపి నాయకులు మక్బు ల్‌బాషాకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భ ంగా వైసిపి నాయకులు మక్బుల్ బాషా మాట్లాడు తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు, ఆంధ్రప్రదేశ్ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపటారన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా వివక్షతలకు తావులేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ కార్య క్రమాలు అందజేస్తున్నామన్నారు. జగనన్న చేసిన మంచిని గతంలో చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏ విధంగా మోసం చేశారో ప్రజలు తెలుసుకోవాలన్నారు. చంద్రబాబునాయుడు మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, రాబోయే ఎన్నికలలో మరల జగన్‌మోహన్‌రెడ్డిని సియం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసిపి నాయకులు మక్బుల్ బాషాకు కేక్ తినిపిస్తున్న గ్రామ ప్రజలు

## జనహృదయ నేత జగనన్నకు జన్మదిన వేడుకలు

తనకల్లు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు హాస్పిటల్ కమిటీ చైర్మెన్ రా మ్‌దేశాయ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేసి ఆసుపత్రి పారిశుధ్య సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, వైసిపి నాయకులు చిదానందరెడ్డి, సింజీవరెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కొండామల్లికార్జున, గణేష్‌రెడ్డి, అశోక్ వర్ధన్‌రెడ్డి, హిమదర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, జంగమరెడ్డి, మహిళా కన్వీనర్ విజ యలక్ష్మి, మైనార్టీ నాయకులు బిఎస్‌నిజాం, రాజశేఖర్, సాయిప్రతాప్, శం కరరెడ్డి, మరాలపల్లిరమణ, హేమశేఖర్, ప్రభాకర్‌రెడ్డి, రమేష్‌నాయక్, రామ కృష్ణ, తిమ్మయ్య, చంద్రప్ప, గంగాధర, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



పారిశుధ్య సిబ్బందికి వస్త్రాలు అందజేస్తున్న హాస్పిట్ కమిటీ చైర్మెన్

## జగనన్న జన్మదిన వేడుకలలో పాల్గొన్న మక్బుల్ భాషా



మక్బుల్‌భాషాకు స్వాగతం పలు కుతున్న నల్లచెరువు వైసిపి నాయకులు



జగన్‌మోహన్‌రెడ్డి జగన్మధిన వేడుకలలో పాల్గొన్న వైసిపి నాయకులు మక్బుల్ భాషా, మండల వైసిపి నాయకులు

నల్లచెరువు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం దగ్గర మండల వైసిపి నాయకులు శ్రీధర్‌రెడ్డి, కల్లిపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 51వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వంహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కదిరి వైసిపి నాయకులు మక్బుల్‌బాషా హాజరై జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొని కేకులు కట్ చేసి సియం జగన్‌మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మక్బుల్‌బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి ఆయూఆరోగ్యాలతో క్షేమధైర్యాలు ఎళ్ళవేళలా ఉండాలని కోరుకుంటూ ఆంధ్రప్రదేశ్ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, జగనన్న చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ప్రజలందరి తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారికి మనం అందరం అండగా ఉండాలని, 2024 ఎన్నికలలో అందరి సహకారంతో పార్టీని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నేత శేక్షావలి, సర్పంచ్‌లు జిలాన్ భాషా, విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రవాల్మీకి అంజి, రామ్‌కిషోర్‌రెడ్డి, రమణారెడ్డి రమణ, స్కూల్ చైర్మెన్ పసుపులేటి హరి, శ్రీకంఠ రెడ్డి, మధురెడ్డి, మాపీరా, దొడ్డప్ప, ప్రభాకర్, ఎల్లారెడ్డి, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిరోజు వేడుకలు

నల్లచెరువు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 51వ జన్మదిన వేడుకలను మం డల కేంద్రంలో గురువారం మండల కన్వీనర్ ఖాదర్‌వలి, వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణంలో ఉన్న వైసిపి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీచైర్మెన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాలుగున్నర సంవ్సతర కాలంలో కులం, మతం, వర్గం, రాజకీయాలకు తావివ్వకుండా అన్నివర్గాల పేద ప్రజలకు న్యాయం చేశాడన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను ప్రవేశపెటి సామాజిక న్యాయం చేశాడన్నారు. విద్య, వైద్యంకు అధిక ప్రధాన్యత ఇచ్చి బడుగు, బలహీన వర్గాల వారికి న్యాయం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, బిసి స్టేట్ డైరెక్టర్ ఢాక్టర్ శంకర్, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మెన్ నాగభూషణ, సర్పంచ్ యూసుఫ్, డైరెక్టర్ ఆదిమూర్తి, రఫీ, నాగభూషణ, రఫీ, ఇతరులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి జగనన్న జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మండల వైసిపి నాయకులు

## 24న నవోదయ, సైనిక్ స్కూల్ మోడల్ పరీక్ష

నంబులపూలకుంట, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

ఈనెల 24వ తేదిన నవోదయ, సైనికల్ స్కూల్ మోడల్ పరీక్షలు కదిరి పట్టణంలోని కెఎల్ఎన్ ఇంగ్లీష్ స్కూల్‌నందు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 12:30గంటల వరకు పరీ క్ష నిర్వహించడం జరుగుతుందని కెఎల్ఎన్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ రమేష్ గురువారం ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. మరిన్నీ వివరాల కోసం 9492821129, 9290448884 నెంబర్‌లకు సంప్రదించి శనివారం సాయంత్రం లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కావున నంబులపూలకుంట మండలంలోని అర్హత గల విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

## విఆర్‌ఎల ధర్నా

అమడగూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలోని గ్రామ రెవెన్యూ కార్యాలయం ఎదురుగా గురువారం విఆర్‌ఎలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విఆర్‌ఎలు శివరామిరెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ విఆర్‌ఎల గౌరవవేతనం 21 వేలకు పెంచాలని, నామనీలుగా పనిచేస్తున్న విఆర్‌ఎలకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. విఆర్‌ఎలను విఆర్‌ఒలుగా ప్రమోషన్ ఇవ్వాలని, 65 సంవత్సరాలుపైబడి మృతి చెందిన విఆర్‌ఎల కుటుంబాలకు కంపియాజినేటివ్ కింద విఆర్‌ఎగా ఇవ్వాలని ధర్నా నిర్వహించారు.

## ఫయాజ్‌బాష ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

పట్టణంలోని జయనగర్‌కాలనీ 7వక్రాస్ శ్రీచౌడమ్మ దేవాలయం వద్ద వున్న శ్రీకాశిరెడ్డినాయన ఆశ్రమంలో వైసిపి నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భ ంగా ఈ కార యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఆశ్రమంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన ఆశ్రమంలోని వారికి స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్య క్రమంలో ఉమ్మడి గురుప్ర సాద్, చవ్వా రాజశేఖర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భోజనం వడ్డిస్తున్న ఫయాజ్‌బాష

## యాచకులకు దుప్పట్లు పంపిణీ

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద వున్న యాచ కులకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి గురువారం దుప్పట్లు పంపిణీచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన ఆలయం పరిసర ప్రాంతాల్లోని యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ముందుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎల ్లప్పుడు ఆయురారోగ్యాలతో వుండాలని రమేష్‌రెడ్డి శ్రీఅయ్యప్పస్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా వృద్ధాశ్రమంలో అన్న దానం చేశారు. ప్రస్తుతం శీతాకాలం కావడంతో ఉపయోగంగా వుంటాయన్న ఉద్దేశ్యంతో యాచకులకు దుప్పట్లు అందచేసినట్లు రమేష్‌రెడ్డి తెలియచేశారు.



దుప్పట్లు అందచేస్తున్న రమేష్‌రెడ్డి

## ఘనంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినవేడుకలు

యాడికి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. సర్పంచు తలారి అరుణ నాగేష్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, పరిమి చిన్నవెంకటరాముడు, ఉపసర్పంచు ప్రవీణ్, మాదాల నరసింహ, హనుమంతురెడ్డి, డీలర్ రషీద్, ఉపేంద్రగౌడ్, మద్దినేని మధు, ప్రసాద్, బ్రహ్మానందరెడ్డి, కూరగాయల అన్వర్, వార్డు మెంబర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత ట్యాట్‌లు పంపిణీ

యాడికి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు గురువారం ఉచిత ట్యాబ్‌లను పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు చేతుల మీదుగా ట్యాబ్‌లు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు ట్యాబ్‌లు ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపర్చుకోవడానికి ట్యాబ్‌లు ఉపయోగపడుతాయని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసి అవుకు నాగరాజు, వార్డు మెంబర్ బాలపెద్దయ్య, ఎస్‌సి సెల్ కన్వీనర్ పందు శ్రీరాములు, ఎంఇఒ కాశెప్ప, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దుప్పట్లు అందచేస్తున్న రమేష్‌రెడ్డి

## యాడికిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

యాడికి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీచెన్న కేశవ స్వామి ఆలయం ఆవరణలో గురు వారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు ఎంపిడిఒ లక్ష్మినా రాయణ వివరించారు. కరోనా కష్టకాలంలో బియ్యం కిలో 50 రూపాయలు వున్నా కూడా 2019 నుండి నుంటి వరకు నేటి నుండి మరో ఐదు సంవత్సరాలు ఉచితంగా బియ్యం ఇవ్వనున్నట్లు బిజెపి నాయకులు గంగాధర్ తెలిపారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా 10 మంది మహిళ లకు ఉజ్వల్ పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ అందించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి వెంకటేష్, మండల ఎంఇఒ కాశెప్ప, పంచాయతీ ఇఒ ఎర్రిస్వామి, ప్రభుత్వ వైద్యులు పరమేశ్వర్, హౌసింగ్ ఎడి ప్రశాంత్, వ్యవసాయాధికారి మహబూబ్‌బాష, సర్పంచు పండు అనురాధ, ఎస్‌బిఐ సిబ్బంది, భాజాపా నాయకులు లక్ష్మీదేవి, నాగశేఖర్, ప్రజలు పాల్గొన్నారు.



గ్యాస్ స్టౌ అందచేస్తున్న అధికారులు

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న మండల వైసిపి నాయకులు

యల్లనూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డిల ఆధ్వర్యంలో ఎస్‌ఆర్‌ఐటిలో గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో యల్లనూరు మండల వైసిపి నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో యల్లనూరు మండల జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, వైకాపా నాయకులు నాగార్జునరెడ్డి, శంకర్‌రెడ్డి, సర్పంచు రామాంజులరెడ్డిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన జెడ్‌పిటిసి

యల్లనూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు గురువారం జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వీటిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పిల్లవాడు ఉన్నతమైన చదువు చదివి దేశంలోని మిగిలిన రాష్ట్రాలతో పోటీ పడాలని, విద్యారంగంలో అనూహ్యమైన మార్పులు తెచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగాదేవి, ఎంఇఒ-2 పరమేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గ్యాస్ స్టౌ అందచేస్తున్న అధికారులు

## బిజెపి పుట్లూరు మండల అధ్యక్షునిగా రామాంజియాదవ్

పుట్లూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

భారతీయజనతాపార్టీ పుట్లూరు మండల అధ్యక్షునిగా రాగేని రామాంజియాదవ్‌ను ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు ఎంపిక చేస్తూ నియామకపత్రాన్ని అందచేశారు. తనను ఎంపిక చేసినందుకు జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, సహకరించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శింగనమల నియోజకవర్గం ఇన్‌చార్జ్ విశ్వనాథ్, మండల నాయకులు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ రామాంజియాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలియచేయడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



రామాంజియాదవ్

## ఘనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి



రక్తదానం చేస్తున్న వారిని పలుకరిస్తున్న ఎమ్మెల్యే

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి హాజరైన వారికి పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు బాబయ్య ఏర్పాటు చేసిన జగనన్న ప్రగతి పథకం ఫోటో ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిలు పరిశీలించారు. అలాగే రక్తదాన శిబిరానికి భారీగా తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, విద్యార్థి విభాగం రాష్ట్ర అధికారప్రతినిధి గంగులకుంట కేశవరెడ్డి, వంశీయాదవ్, సజ్జలదిన్నె రాజు, కాశీమనోజ్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం, డిశంబర్ 21 ప్రభాతవార్త

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడని ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. గురువారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామ సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకులపాఠ శాలలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ, దళిత నాయకు లు, దళిత సంఘాల నాయకుల సమక్షంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్ల డుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బాబాసాహెబ్ అంబ ేద్కర్ చేసిన సేవలు నిరుపమానం అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తూ ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అహర్నిశలు కృషిచేస్తున్నారు. ముఖ్యమంత్రి జగనన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ నీలం భాస్కర్, మండల కన్వీనర్ నరేష్, ముత్యాలు రంగా, మిద్దె కుళ్ళాయప్ప, రోటరీపురం గంగరాజు, శింగనమల నియోజకవర్గం ఎస్సీ సెల్ కన్వీనర్ వరికూటి కాటమయ్య, దళిత సంఘాల నాయకులు మీసాల ఓబిలేసు, కెపి నారాయణస్వామి, పెద్దన్న తదితిరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే

## మహిళాభ్యున్నతికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి

### - ఏడిసిసి బ్యాంక్ చైర్‌పర్సన్ లిఖిత, జిల్లా వైసీపీ నేత పామిడి వీరా
### - పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1.3 కోట్ల రుణాల పంపిణీ

పామిడి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మహిళాభ్యున్నతికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత పేర్కొన్నారు. స్థానిక ఏడిసిసి బ్యాంకు నందు గురువారం పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1.3 కోట్ల రుణాల పంపిణీ కార్య క్రమానికి ఏడిసిసి బ్యాంక్ చైర్‌పర్సన్ లిఖిత జిల్లా వైసీపీ నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులుతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తూ వారికి బాసటగా నిలుస్తోందన్నారు. 2019 నాటికి ఏ మహిళా సంఘానికి ఎంతమేర అప్పు ఉన్నదో అంతే మొత్తాన్ని నాలుగు విడతలుగా మాపీ చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చన హామి మేరకు విడతల వారిగా మహిళా సంఘాల బాంకు ఖాతాలోకి జమ చేస్తుండటమే అందుకు నిదర్శనం అన్నారు. ఏడిసిసి బ్యాంకును ఆదర్శంగా తీర్చిదిద్దుతూ మరింత పురోగతి సాధించేలా కృషి చేస్తామన్నారు. ఏడిసిసి బ్యాంకు పామిడి బ్రాంచ్ రూ.50 కోట్ల లావాదేవీల మైలురాయిని చేరుకోవటం శుభపరిణామం అన్నారు. బ్యాంకు లావాదేవీల్లో మెప్మా మహిళా సంఘాల సహకారం అమోఘం అని వారంతా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకుంటూ మరిన్ని రుణాలను పొంది ఆర్థికాభివృద్ధి సాధించాలని లిఖిత పిలుపునిచ్చారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాల పంపిణీకి సంబందించిన చెక్కును అందజేశారు.



రుణాల చెక్కును మహిళలకు అందజేస్తున్న ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మరో 30 జగన్మోహన్‌రెడ్డే

### - జగన్మోహన్‌రెడ్డి పథకాలే వైసీపీకి శ్రీరామరక్ష
### - ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్స వేడుకలు

పామిడి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలే రాబోవు ఎన్నికల్లో వైసీపీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని తద్వార ఆయన మరో 30 ఏళ్ళు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉంటారని ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి, రూరల్, పట్టణ కన్వీనర్లు పాళ్యం నారాయణరెడ్డి, జోజోడే కుమార్, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ ఎన్నారై కుమార్‌రెడ్డి, మండల యువజన విభాగం అద్య క్షులు నీలూరు హరినాథ్‌రెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను పురష్కరించుకుని బుధవారం అర్ధరాత్రి ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి గురువారం ఉదయం పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ ఆద్వర్యంలో ఆపార్టీ శ్రేణులు పెద్దఎత్తున బాణాసంచాను పేలుస్తూ వైఎస్ఆర్ విగ్రమానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించి జన్మదిన కేకన్‌ను కట చేసి సంబరాలను జరుపు కున్నారు. ఈసందర్భంగా వారు మాటాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ వం తంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూ తను అందించటానికి పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహ న్‌రెడ్డి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని తెలిపారు. దేశంలో ఏ ముఖ్య మంత్రి చేపట్టని విధంగా ప్రజాభ్యున్నతిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభు త్వం అమలు చేస్తున్న పథకాల ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు బెల్లాల రమణారెడ్డి, తంబ ళ్ళపల్లి వెంకట్రామిడరెడ్డి, ఆర్.సి.వెంకట్రామిరెడ్డి, నక్కా ఓబులేసు, అడ్వకేట్ దత్తు, అక్కిలి శివారెడ్డి, బైపిరెడ్డి, ఎద్దులపల్లి దేవుడు, దామోదర్‌రెడ్డి, పెయింటర్ చంద్ర, మనోజ్, ప్రవీణ్, జాఫర్, కార్తీక్, గోపి, శ్రీనివాసులు, పటాన్, నాగార్జున, పవన్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



జగన్ జన్మదినోత్సవ కేక్‌ను కట చేస్తున్న ఎంపీపీ భోగాతి

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

అమడగూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మండల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు 50 మందికి గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

